# శిశు బాప్తిస్మాన్ని గూర్చిన సంగతి ఏమిటి?

శిశువులకు బాప్తిస్మ మియ్యాలని నమ్మేవారు తరచుగా ఈ క్రింద పేర్కొనబడిన ప్రశ్నలను అడుగుతూ ఉంటారు.

**ప్ర: శిశువులందరు పాపంతోనే జన్మించారా?**

జ: లేదు. పాప భూయిష్టమైన లోకంలోనికి శిశువులు జన్మించిన మాట వాస్తవమే, కాని దీనిని బట్టి వారు పాపులుగా చేయబడరు. ఒక శిశువు పశువుల శాలలో పుట్టినట్లయితే, అది వానిని ఆవుగా చేయదు. దావీదు కీర్తన. 51లో యిలా వ్రాశాడు: ''నేను పాపములో పుట్టినవాడను పాపములోనే నా తల్లి నన్ను గర్భమున ధరించెను'' (5 వ.). ఆ వచనానికి యిది అక్షరార్థమైన తర్జుమా. దావీదు జన్మను ఆవరించియున్న పరిస్థితులను అది తెలుపుతుంది. అయితే అతడు పాపిగా జన్మించాడని అది ప్రస్తావించలేదు. కొంత మంది బైబిలు తర్జుమాదారులు[1] హెబ్రీ లేఖన భాగాన్ని దీన్ని అగౌరవపరచారు మరియు దావీదు పాపిగా జన్మించాడని వ్రాశారు. ఇది దురదృష్టం.

**ప్ర: ఆదాము యొక్క దోషాన్ని ప్రతి వ్యక్తి భరిస్తాడా?**

జ: లేదు. మరణము (3:3, 19), గర్భవేదన (3:16), మరియు శపింపబడిన భూమి (3:17) అనేవి పాప ఫలితంగా వచ్చినట్టు ఆదికాండ గ్రంథం చెప్పింది. ఆదాము హవ్వల పాపము యొక్క ఫలితాలను మనం అనుభవిస్తాం, కాని వారి దోషాన్ని మనం స్వతంత్రించుకోము. నైతికంగా యిష్టమైన కోర్కెలను కోరుకోగల సామర్థ్యం మనకుంది. దేవుని వాక్యానికి అనుకూలమైన కోర్కెలను ఏర్పరచుకొనడంలో మనం తప్పిపోయినప్పుడు, పాపముచే దోషభరితులమౌతాం.

**ప్ర: దేవునినుండి వేరుచేయబడినవారుగా శిశువులు జన్మించారా?**

జ: లేదు. వారిని గూర్చి ప్రభువైన యేసు యిలా అన్నాడు: ''చిన్న పిల్లలను ఆటంకపరచక వారిని నా యొద్దకు రానియ్యుడి; పరలోకరాజ్యము ఈలాటివారిది'' (మత్తయి 19:14).

**ప్ర: పిల్లలు తమ తల్లిదండ్రుల దోషాన్ని భరిస్తారా?**

జ: లేదు. ''పాపముచేయువాడే మరణము నొందును; తండ్రియొక్క దోష శిక్షను కుమారుడు మోయుటలేదని కుమారుని దోష శిక్షను తండ్రిమోయడు, నీతిపరుని నీతి ఆ నీతిపరునికే చెందును, దుష్టుని దుష్టత్వము ఆ దుష్టునికే చెందును'' (యెహెజ్కేలు 18:20). ప్రతివాని నీతి లేక దుష్టత్వం వానికి మాత్రమే సొంతమౌతుంది. ప్రతివాని క్రియలమీదనే న్యాయపు తీర్పు ఆధారపడి యుంటుంది. ఒకని నీతిగాని లేక దుష్టత్వం గాని మరియొకనికి ఆరోపింపబడదు.

### ప్ర: అపొస్తలుల కార్యగ్రంథంలోని యింటివారి మార్పుల రికార్డులో శిశువులు చేర్చబడ్డారా?

జ: లేదు. కొన్ని యిండ్లవారు మాత్రమే శిశువులను కలిగియుంటారు. ఇంటివారు ''దేవునికి భయపడ్డారని'' (అపొ. 10:2), ''విశ్వసించారని'' (అపొ. 16:34; 18:8) చెప్పబడింది. లూదియకు భర్తగాని పిల్లలుగాని ఉన్నట్టు చెప్పబడలేదు (అపొ. 16:14, 15 ). ఇంటివారినుండి చిన్నవారు వేరుగా లెక్కింపబడ్డారు (ఆది. 47:24 చూడు). బైబిల్లో శిశువులు బాప్తిస్మం పొందినట్టు ఏ ఉదాహరణ లేదు. దానికి భిన్నంగా, అపొ. 8:12 ప్రకారం బాప్తిస్మం పొందినవారు ''పురుషులు, స్త్రీలు'' మాత్రమే.

### ప్ర: బాప్తిస్మం పొందుటవలన శిశువులు దేవునికి సమర్పించబడవలెనా?

జ: లేదు. వారి నిర్దోషత్వపు స్థితిలో క్రీస్తు ప్రభువు సముఖంలో చిన్న పిల్లలు ''క్షేమంగా'' ఉన్నారు. బాప్తిస్మమందు వారు దేవునికి సమర్పించబడాలని చెప్పేది మానవ పారంపర్యం. ఈలాటి పారంపర్యాల విషయమై క్రైస్తవులు జాగ్రత్తగలవారైయుండాలి (కొలస్సీ. 2:8).

### ప్ర: పాత నిబంధనలో శిశువులు సున్నతి చేయబడినందున, శిశువులు బాప్తిస్మం పొందవద్దా?

జ: లేదు. ఈలాటి ఆలోచన చట్టబద్ధంగా చెల్లేదైతే, సున్నతి పొందని శిశువులవలె (ఆది. 17:14), బాప్తిస్మము పొందని ప్రతి శిశువు, ప్రజలలోనుండకుండ కొట్టివేయబడుతుంది. అందులో బాప్తిస్మము పాపక్షమాపణ నిమిత్తమైయున్నందున (అపొ. 2:38), సున్నతి జరిగించిన పనియే వారి బాప్తిస్మం చేయదు. సున్నతి అబ్రాహామునకును దేవునికిని మధ్యగల నిబంధనకు గురుతు (ఆది. 17:11). బాప్తిస్మం పొందే వారివలన ఏమి కోరబడిందో దానిని శిశువులు చేయలేరు. బాప్తిస్మం పొందినవారికి ముందుగానే సువార్త ప్రకటింపబడవలసి ఉంటుంది. వారు సువార్తను నమ్మవలసి ఉంటుంది (మార్కు 16:15, 16), మారుమనస్సు పొందవలసియుంటుంది (అపొ. 2:38), మరియు నూతన జీవితాన్ని గడపవలసినవారైయున్నారు (రోమా 6:4). అపొస్తలుల కార్య గ్రంథంలో బాప్తిస్మం పొందినవారు – ప్రకటింపబడగా విని వాక్యమును అంగీకరించినవారు, విశ్వసించినవారు, మరియు మారుమనస్సు పొందినవారు (అపొ. 2:41; 8:12; 18:8). శిశువులకు పాపము లేదు మరియు కావలసినవాటిని జరిగించలేనివారు, గనుక వారు బాప్తిస్మం పొందకూడదు.

శిశువుగా బాప్తిస్మం పొందిన ఎవరైనా, అంత చిన్న వయస్సులో క్రైస్తవుడుగా అవడానికి కావలసిన విశ్వాసం అతనికి ఉండ వీలుపడదని అతడు గ్రహించాలి. క్రీస్తు రక్తము మన పాపములను కడిగివేయునన్న విషయం ఒక శిశువు అర్థం చేసికోలేడు (రోమా 3:25); మారుమనస్సు పొందలేడు సరిగదా, ప్రభువైన యేసును సేవించుతూ ఆయనను వెంబడించేలా తన జీవితాన్ని సమర్పించు కొననూ లేడు (యోహాను 12:26). బాప్తిస్మం పొందిన వ్యక్తి క్రీస్తు యొక్క శిష్యుడైయుండడానికి తన్ను అప్పగించుకొన్నవాడై ఉంటాడు (మత్తయి 28:19). అలాటి సమర్పణ చేసికొని వారు ఆ ఉద్దేశంతో తాము క్షమింపబడునట్టును, క్రీస్తు కొరకు నూతనంగా జీవించునట్టును బాప్తిస్మం పొందాలి.

**ప్ర: తమ తల్లిదండ్రుల పాపమును బట్టి పిల్లలు దోషులైయుంటారా?**

జ: లేదు. తమ తల్లిదండ్రుల పాపాన్ని బట్టి పిల్లలు బాధింపబడవచ్చు (నిర్గమ. 20:5) ఏదియెలాగున్నా, దేవుడు ''తన్ను ప్రేమించి తన ఆజ్ఞలననుసరించి నడుచుకొనువారికి ... వేయి తరములవరకు కృప చూపువాడు'' (ద్వితీయో. 7:9బి). వారు తమ పాపమును బట్టి దోషులై ఉంటే, అప్పుడు విధేయులైనవారు నీతిమంతులై ఉంటారు.

---

సూచన

[1]The translation in question is used in the NIV, the New Revised Standard Version, and the New Jerusalem Bible.